## ఉత్సవాలకు హాజరుకావాలని ఎమ్మెల్సీ కవితకు ఆహ్వానం



ఎమ్మెల్సీ కవితను ఆహ్వానిస్తున్న ఆలయ కమిటీ ప్రతినిధులు

నిజామాబాద్ కల్చరల్, నవంబర్ 22 : జిల్లాకేంద్రంలోని సుభాష్‌నగర్‌లో ఉన్న సీతారామచంద్రస్వామి పవిత్రోత్సవాలకు హాజరుకావాలని కోరుతూ ఆలయ అభివృద్ధి కమిటీ ప్రతినిధులు ఎమ్మెల్సీ కవితను బుధవారం ఆహ్వానించారు. రామాలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన జరిగి 37 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా ఈ నెల 24 నుంచి 27వ తేదీ వరకు వివిధ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వివరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షురాలు సరళా మహేందర్ రెడ్డి, కార్యదర్శి శోభ, విశాలినీ రెడ్డి, గోదావరి, రాధ తదితరులు పాల్గొన్నారు.

## జ్ఞాన సరస్వతీ సంగీత నృత్య పాఠశాలలో 'కళార్చన'

నిజామాబాద్ కల్చరల్, నవంబర్ 22 : రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సంచాలకుడు మామిడి హరికృష్ణ ఆదేశాల మేరకు సుభాష్‌నగర్‌లోని శ్రీ జ్ఞాన సరస్వతీ సంగీత నృత్య పాఠశాలలో కళార్చన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ సరిత తెలిపారు. పాఠశాలలో సంగీత నృత్యాలను అభ్యసిస్తున్న వారి ప్రతిభను వెలికి తీయడానికి ప్రతినెలా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కర్ణాటక గాత్రం టి. స్వప్నరాణి, హిందుస్థాని గాత్రం ఎం. అనిత శిష్యబృందాలతో కచేరి నిర్వహించారు.



అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తా సమక్షంలో నగరంలోని కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు బుధవారం బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి బిగాల గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

– ఖలీల్‌వాడి, నవంబర్ 22

## సాఫీగా ఎన్నికల నిర్వహణకు విస్తృత ఏర్పాట్లు

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు
- వీసీ ద్వారా సమీక్షించిన ఈసీఐ సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్



వీసీలో పాల్గొన్న కలెక్టర్, అదనపు కలెక్టర్

నిజామాబాద్ స్పోర్ట్స్, నవంబర్ 22 : జిల్లాలో శాసనసభ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు అన్నారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి న్యూఢిల్లీ నుంచి భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితేశ్ వ్యాస్ జిల్లా ఎన్నికల అధికారులతో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. పోలింగ్ నిర్వహణ కోసం చేపడుతున్న చర్యలపై జిల్లాల వారీగా కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు మాట్లాడుతూ.. కొత్త ఓటర్లకు గుర్తింపు కార్డుల పంపిణీ ప్రక్రియ వేగవంతం చేశామని, ఓటరు స్లిప్పులను ఇప్పటికే జిల్లాలో నియోజకవర్గాల్లో సగటున 74 శాతం పంపిణీ పూర్తి చేశామని సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ దృష్టికి తెచ్చారు. బ్యాలెట్, పోస్టల్ బ్యాలెట్, టెండర్ బ్యాలెట్ పేపర్ల ముద్రణ పూర్తయ్యిందని తెలిపారు. 80 ఏండ్లు పైబడిన వృద్ధులు, 40 శాతానికి పైగా వైకల్యం కలిగిన దివ్యాంగులు మొత్తం 2,418 మంది ఓట్ ఫ్రమ్ హోమ్ సౌకర్యాన్ని వినియోగించుకునేందుకు అర్హులుగా గుర్తించినట్లు వెల్లడించారు. ఈనెల 23, 24, 25వ తేదీల్లో ఈ బృందాలు ఓట్ ఫ్రమ్ హోమ్ ప్రక్రియ చేపట్టేలా ప్రణాళికలు రూపొందించామని చెప్పారు. ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా నిర్వహించేందుకు కృషిచేయాలని ఈసీఐ సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ సూచించారు.

# కేసీఆర్ పాలనలో గడపగడపకూ సంక్షేమ పథకాలు

### బీఆర్‌ఎస్ అర్బన్ ఎమ్మెల్యే అభ్యర్థి బిగాల గణేశ్ గుప్తా



ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ అర్బన్ ఎమ్మెల్యే అభ్యర్థి బిగాల గణేశ్ గుప్తా

ఖలీల్‌వాడి, నవంబర్ 22 : సీఎం కేసీఆర్ పేదల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలుచేస్తున్నారని, ప్రతి గడపగడపకూ ఏదో ఒక పథకం ద్వారా లబ్ధి చేకూరుతున్నదని బీఆర్‌ఎస్ అర్బన్ ఎమ్మెల్యే అభ్యర్థి బిగాల గణేశ్ గుప్తా అన్నారు. జిల్లాకేంద్రంలోని 23, 6వ డివిజన్లలో ఆయన బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నగరంలో శాంతియుత వాతావరణం ఏర్పాటుకు మొదటి ప్రాధాన్యత ఇచ్చామన్నారు. ఐటీ హబ్‌ను ఏర్పాటు చేయడంతో ప్రముఖ కంపెనీలు నగరానికి వచ్చాయని, స్థానిక యువతకు సాఫ్ట్‌వేర్ కొలువులు అందించామని తెలిపారు. ఎల్లమ్మగుట్టలో ఆర్‌యూబీ నిర్మాణం చేసి ట్రాఫిక్ సమస్యను పరిష్కరించామన్నారు. ఆధునిక సదుపాయాలతో వైకుంఠధామాలు నిర్మించామని తెలిపారు. తనను మరోసారి ఆశీర్వదిస్తే నగరాన్ని మరింత అభివృద్ధి చేస్తానని హామీనిచ్చారు. కార్యక్రమంలో మాజీ మేయర్ ఆకుల సుజాతా శ్రీశైలం, కార్పొరేటర్లు మల్లేశ్ యాదవ్, ఉమారాణీ శ్రీనివాస్, బీఆర్‌ఎస్ నాయకులు గుజ్జేటి వెంకటనర్సయ్య, పాల్తి రవికుమార్, కులాచారి సంతోష్, పుట్ట రాజేశ్, చిన్నంగారి గంగారెడ్డి, పాక సురేశ్, రమణ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.



నగరంలో ప్రచారం చేస్తున్న మహేశ్ బిగాల



ప్రచారం చేస్తున్న బిగాల గణేశ్ గుప్తా సతీమణి లత

## బిగాలకు మద్దతుగా ప్రచారం

ఖలీల్‌వాడి, నవంబర్ 22 : బీఆర్‌ఎస్ అర్బన్ ఎమ్మెల్యే అభ్యర్థి బిగాల గణేశ్ గుప్తాకు మద్దతుగా నగరంలోని అన్ని డివిజన్లలో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు విస్తృత ప్రచారం చేస్తున్నారు. 21వ డివిజన్‌లో బీఆర్‌ఎస్ ఎన్‌ఆర్‌ఐ గ్లోబల్ కో–ఆర్డినేటర్ మహేశ్ బిగాల బుధవారం ఎన్నికల ప్రచారం చేశారు. ఎల్లమ్మగుట్టలో ఇంటింటికీ తిరుగుతూ బిగాల గణేశ్ గుప్తా నగరంలో చేపట్టిన అభివృద్ధి పనులు, రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలు పంచారు. కారు గుర్తుకే ఓటు వేసి, బిగాల గణేశ్ గుప్తాను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. నగరంలోని పలు ప్రాంతాల్లో బిగాల గణేశ్ గుప్తా సతీమణి లత ప్రచారం చేశారు. కార్యక్రమంలో మేయర్ దండు నీతూకిరణ్, కార్పొరేటర్ పంచరెడ్డి నర్సుబాయి, సూరి, బీఆర్‌ఎస్ నాయకులు నాయిని సుజన్, నాయిని అరుణ, యెండల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో బీజేపీ వస్తే దళితులకు ఇబ్బందులు తప్పవు

- వర్గీకరణ గురించి మోదీ ఎందుకు మాట్లాడలేదు
- మాదిగసంఘాల యునైటెడ్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షుడు కొక్కర భూమన్న




సమావేశంలో మాట్లాడుతున్న కొక్కర భూమన్న

ఖలీల్‌వాడి, నవంబర్ 22 : తెలంగాణలో బీజేపీ వస్తే దళితులకు ఇబ్బందులు తప్పవని ఎమ్మార్పీఎస్ యునైటెడ్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షుడు కొక్కర భూమన్న అన్నారు. జిల్లాకేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో బుధవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. మాదిగలని బీజేపీ ప్రభుత్వం మోసం చేస్తున్నదని తెలిపారు. ప్రధానమంత్రి మాదిగల గర్జనకు వచ్చి.. వర్గీకరణ గురించి ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. రాజస్థాన్‌లో ఓ పిల్లవాడు కుండలో నీరు తాగితే చచ్చేలా కొట్టారని గుర్తుచేశారు. బీజేపీ ప్రభుత్వం విద్యను దూరం చేస్తున్నదని, రాజీవ్‌గాంధీ స్కాలర్‌షిప్‌లు రాకుండా చేస్తూ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ విషయంలో బ్యాక్‌లాగ్ పోస్టులు వేయకపోవడం సరికాదని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన అనంతరం దళితబంధు ప్రవేశపెట్టి దళితులు ఆర్థికంగా ఎదిగేందుకు చేయూతనందించిందని తెలిపారు. పేదల సంక్షేమం కోసం బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఎన్నో పథకాలను అమలుచేస్తున్నదన్నారు. మళ్లీ బీఆర్‌ఎస్సే అధికారంలోకి వస్తుందని, కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. మణిపూర్‌లో గిరిజనులపై లైంగికదాడులు జరుగుతుంటే బీజేపీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. సమావేశంలో ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఇటుక రాజు, కనుక రాజు, బలరాం, భూమన్న, శ్రీనివాస్, మోహన్, సిద్ధిరాములు తదితరులు పాల్గొన్నారు.


నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

**CHANGE OF NAME**

★I NAKKA SRUTHIKA D/O NAKKA RAJESHWAR,H.NO:2-56/1,MOTHE,VELPUR (M) NIZAMABAD (Dist), CHANGED MY NAME AS **NAKKA SRUTHIKA YADAV**
NTZ-318677

**CHANGE OF NAME**

★**I, BANOTH BHASKAR, S/o. Mothilal, R/o.** H.No. 2-116, Dammannapet, Kammarpally, Nizamabad, TS. I have Changed My Name as BANAVATH BHASKAR, S/o. Banavath Mothilal.
NT-313022

**WANTED**

★**రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల** సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314452

**WANTED**

★**రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల** ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461




**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.